AAZAM ARTS
MADRAS

ఆజేమ్ ఆర్ట్సు



తల్లిప్రేమ

S.M ఆజేమ్ * దర్శకత్వం. శ్రీకాంత్

తా రా గ ణ ం :

పద్మశ్రీ ఎన్. టి. రామారావు	సావిత్రి
రామమోహన్	కాంచన
పద్మనాభం	గీతాంజలి
నాగభూషణం	ఛాయాదేవి
కె. వి. చలం	ఝాన్సీ
మల్లాది	ఉదయలక్ష్మి, సబిత, విజయలక్ష్మి

గెస్టు ఆర్టిస్టు : రేలంగి

మరియు

సీతారాం, బొడ్డపాటి, వల్లమూని విశ్వనాథం,
విశ్వం, మోహన్ దాస్, కాశీనాథ్ తాతా,
పంచాదిస్వామి ప్రభృతులు.

నేపథ్యం :
సుశీల, పి. లీల, ఎల్. ఆర్. ఈశ్వరి, పి.బి.శ్రీనివాస్.
పిఠాపురం నాగేశ్వరరావు


స్టూడియోస్ : శారదా (లేస్సీస్ ఆఫ్ మెజస్టిక్ స్టూడియోస్)
వాసు, ప్రసాద్.

నిర్మాత : M. ఆజెమ్

డిస్ట్రిబ్యూటర్స్ : ద పూర్ణా పిక్చర్స్ ప్రైవేటు లిమిటెడ్

"తల్లి ప్రేమ" 1968

-: కథా సంగ్రహము :-



రామవరం ఒక ఆదర్శప్రాయమైన గ్రామం. ఆ వూరి పంచాయితీ సమితి ప్రెసిడెంటు కేశవరావు తన జీవితాన్ని గ్రామోద్ధరణకు అంకితం చేసిన మహానుభావుడు. సీత అతని భార్య. భర్తకు తగ్గ యిల్లాలు. తనకు సంతానం లేకపోయినా చిన్నప్పుడే తల్లిని పోగొట్టుకున్న తన మరిది వేణును తన కన్నకొడుకులా భావించి, పెంచి పెద్దవాడిని చేసింది. వేణు పట్నంలో చదువుకొని విద్యావంతుడై యింటికి తిరిగివచ్చి అన్నకు చేదోడువాదోడుగా వుంటాడు. సీత, కేశవరావు, వేణూలను చూస్తే రామాయణంలోని సీతా, రామలక్ష్మణులు గుర్తుకు వస్తారు.



రామవరం ప్రజల క్షేమం కోసం తన శ్రమని, శక్తిని, ధనాన్ని వినియోగించి—ఆవూరిలో ఒక పాఠశాల, ఆసుపత్రి ఏర్పాటు చెయ్యడమేగాక గ్రామస్థులకు తక్కువ ధరలకు అందుబాటు అయ్యేందుకు కష్టపడి ఒక కో ఆపరేటివు స్టోర్సు కూడ పెట్టిస్తాడు కేశవరావు.

డబ్బుకోసం ఏ గడ్డి అయినా తిని, ఎలాంటి అన్యాయాలు చెయ్యడానికైనా సిద్ధపడే అధముల్లో ప్రధముడు రామవరంలో వున్న విశ్వరూపం. కేశవరావు పెట్టించిన కో—ఆపరేటివు స్టోర్సు మూలంగా తన కిరాణా కొట్టు దివాలాతీసింది.

చిల్లిగవ్వ అయినా రాబడి లేకపోయి నందున విశ్వరూపం కేశవరావు పరువు ప్రతిష్టల్ని నాశనంచేసి పగసాధించాలని ఎదురుచూస్తున్నాడు. ఇదిఇలా వుండగా విశ్వరూపం కూతురైన లలితను వేణు రహస్యంగా ప్రేమిస్తాడు. ఈవిషయం ఓనాడు విశ్వరూపానికి తెలిసి, పంచాయితీ సమితి సభ్యులకు తెలియజేసి తనకూతురు సంగతి తేల్చమంటాడు. సభ్యులంతా వేణూదే తప్పని నిర్ణయించి దానికి పరిష్కారంగా వేణూ, లలితలకు వివాహం చెయ్యాలని తీర్మానించి, కేశవరావు చేత ఒప్పిస్తారు. కేశవరావుకు విశ్వరూపంతో వియ్యమందడం యిష్టం లేకపోయినా వేణూ, లలితలకు వివాహం జరిపిస్తాడు. విశ్వరూపం భార్య భద్రమ్మ



భర్తకు తగ్గట్టు పరమగయ్యాళి. కేశవరావును వంచించాలని విశ్వరూపం ఒకవంక ప్రయత్నిస్తుంటే కేశవరావుభార్య సీతమ్మను 'గొడ్రాలు' 'గొడ్రాలు' అని ఆమెమీద లేనిపోని నిందలువేసి వీలుచిక్కినప్పుడల్లా అవమానిస్తూంటుంది.

ఇలా కొంతకాలం గడిచాక, వేణూ భార్య లలిత గర్భవతి అవుతుంది. ఆ సంగతి తెలిసి కేశవరావు, సీత, వేణులు ఆనందిస్తారు. తమ కూతురు లలిత కొడుకును కంటే, సీత ఎలాగూ గొడ్రాలే గనుక కేశవరావుగారి ఆస్థి మొత్తం చేజిక్కించుకోవచ్చునని విశ్వరూపం భద్రమ్మలు ఆనందంతో ఉబ్బిపోతుంటారు.

లలిత గర్భవతి అయిందని అందరూ ఆనందపడుతూన్న సమయంలోనే కేశవరావుగారి భార్య సీత కూడ గర్భవతి అయిందని లేడీ డాక్టరు తెలియజేస్తుంది. చిరకాలంనుండి లోకం దృష్టిలో గొడ్రాలు అనిపించు కుంటున్న సీతమ్మ యిపుడు గర్భవతి అయిందంటే ఆ కుటుంబం వారికి, వారిమంచి కోరేవారికీ చెప్పలేని ఆనందం కలిగింది. అయితే విశ్వరూపం, భద్రంకి మాత్రం యీవార్త పిడుగులా వినబడింది. సీతకు సంతానం కలిగితే వాళ్లదురాశలు ఫలించవని వాళ్ల బాధ.

రామవరం పంచాయితీసమితి ఆస్పత్రిలోనే సీతా, లలితలు ప్రసవించారు. ఇద్దరికీ మగపిల్లలు పుట్టారు. దురదృష్టవశాత్తూ లలిత కానుపు కష్టమయింది. డాక్టరమ్మ ఎంత ప్రయత్నించినా లలితకు పుట్టినబిడ్డను బ్రతి



కించలేక పోయింది. కానుపులో స్పృహ తప్పిన లలితకు తెలివివచ్చి తన బిడ్డ చనిపోయాడని తెలుసుకుంటే ఆమె కూడా చనిపోతుందని డాక్టరమ్మ చెబుతుంది. కేశవరావు యీవార్త విని చాల బాధపడతాడు. ఏలాగయినా లలితను చావునుండి కాపాడాలని ఆలోచిస్తాడు. వెంటనే ప్రసవగదిలోవున్న తనభార్య సీత దగ్గరకు వెళ్ళి లలితకు కలిగిన దుస్థితి తెలియజేస్తాడు. ఆమెను బ్రతికించాలంటే ఒకటే మార్గం, తన బిడ్డను తీసుకొనిపోయి లలిత ప్రక్కన వుంచితే లలిత ఆ బిడ్డను తన కొడుకే అనుకుంటుంది. ఆవిధంగా ఆమె ప్రాణాలు దక్కుతాయి, అని చెబుతాడు. లేకలేక కలిగి తనసర్వస్వం అయిన బిడ్డను; గొడ్రాలు అనే కళంకం పోగొట్టి, మనశ్శాంతిని యివ్వగలిగిన తన స్వంత బిడ్డను ఒకరికి దానం చెయ్యడం అంటే ఏతల్లి అయినా ఒప్పుకుంటుందా? సీతకూడ యిదే వ్యధకు గురిఅయింది. తనబిడ్డను యివ్వనంటుంది. కాని అలాయివ్వకపోతే తరువాత జరిగేదేమిటి? తనిబిడ్డ పోయిందని తెలిస్తే లలిత చనిపోతుంది. లలిత చనిపోతే వేణు పిచ్చివాడవుతాడు. ఇన్నాళ్ళూ తన కన్నకొడుకులా పెంచి పెద్దవాడ్ని చేసిన వేణూ జీవితం నాశనం అయితే తానుభరించలేదు. ఆదినుంచీ అవమానాలు సహించి బాధలు భరించిన సీత తన కన్నకొడుకును లలితకు దానంచేసి ఆమెప్రాణం కాపాడ్డానికి భర్తమాట మన్నించింది. కేశవరావు సీతప్రక్కలోవున్న తమబిడ్డను తీసుకుపోయి లలిత ప్రక్కలో పడుకో బెడతాడు. లలిత బ్రతుకుతుంది. అయితే—

- సీత ఆజన్మాంతం అలా 'గొడ్రాలు' అన్నపేరుతోనే వుంటుందా?
- లలిత కొడుకుగా పెరుగుతూన్న సీత కొడుకు రహస్యం ఎప్పటికైనా బయటపడుతుందా?

తరువాత కథ తెరపై చూడండి!

పాటలు



పాట 1   రచన : దాశరథి;

పాడినవారు : సుశీల

కాంచన :

కొమ్మమీది కోయిలమ్మ పిలిచిందిలే
మనసులోన వలపు తలపు మొలిచిందిలే
ఊగిందిలే .... ఆడిందిలే ....
సన్నాయి పాడిందిలే .... ॥కొమ్మ॥

ఇన్నాళ్ల తెరలన్నీ తొలిగెనులే–
చెలికాని ఒడిలోన ఒరిగెనులే–
కలలన్నీ .... ఒకటొకటీ ....
నిజమౌనులే ....
నా ఆశలూ, తీరెనులే ....
ఈ జగమే మారేనులే .... ॥కొమ్మ॥

చెలికాడు నా చెంత చేరేనటా–
ఎన్నెన్నో కోరికలూ ఊరేనటా ....
బుగ్గమీద సిగ్గు మొగ్గ వేసేనట
నా నోములు పండేనట .... స్వర్గాలే అందేనట .... ॥కొమ్మ॥

పాట 2   రచన : సి. నారాయణరెడ్డి

పాడినవారు : పి. బి. శ్రీనివాస్, పి. సుశీల

కాంచన – రాంమోహన్ :

అతడు : లేదా లేదా .... వెచ్చని వలపే లేదా?
వెళుతావేం మరియాదా .... ?

ఆమె : లేదూ లేదూ – వెళిపోవాలని లేదు – వలపు లేకపోలేదూ–

అతడు : ఒంటిగ నువు పోతూవుంటే – కొంటె ఊహ లేమంటాయో?
జంటగూడి నే రాకుంటే – చల్లగాలులు ఏం చేస్తాయో–?

ఆమె : పిల్లవలపు వేడిగ వుంటే
చల్లగాలులు ఏంజేస్తాయీ ?
నీ తోడుగ నే లేకుంటే
నిన్నే చూసి కవ్విస్తాయీ
॥లేదా లేదా॥
॥లేమా లేమా॥



అతడు : కొంగును వడివేస్తున్నావు
పొంగులేవో దాస్తున్నావు....
ఓర ఓర చూపులతోనే
గారడీలు చేస్తున్నావు....

ఆమె : నా కనుల దీపం నీవు – నా కలల రూపం నీవు
నా యెదలో నాడూ నేడూ – నీవే నీవే దాగున్నావు
లేదు లేదు – వెళిపోవాలని లేదు –
వలపు నిలుపగా రాదు....

పాట 3.

రచన : సి. నారాయణరెడ్డి
పాడినవారు : పి. బి. శ్రీనివాస్, సుశీల.
కాంచన – రామమోహన్ :

అతడు: నిన్నా మొన్నా లేని విషయం – నేడే నేడే కలిగిందిలే
ఆమె: నిన్నా మొన్నా దాగున్న పరువం – నేడే నేడే విరిసిందిలే॥నిన్నా॥
అతడు: ఒక నవ్వు నవ్వి, ఒక చూపు రువ్వి – వికసించు విరజాజి నీవు
ఆమె: ఆ పువ్వులోని అందాలు అనీ – ఆడేటి చిరుగాలి నీవు, సయ్యాట
॥నిన్నా॥
అతడు: మనసైన ప్రియుని – మునివేళ్ల లోన. పలికింది పరువాల వీణ
ఆ వీణ పలికీ అనురాగమొలికీ – కురిసింది పన్నీటి వాన నాలోన
॥నిన్నా॥



పాట 4　　రచన : దాశరథి

పాడినవారు : సుశీల & లీల

సావిత్రి — కాంచన :

కలలో ఇలలో నీదేరా సొగసు
అందరి మురిపించు సొగసు— ॥కలలో॥
ఇద్దరు తల్లుల ముద్దులపాపా —
జాబిలికంటె చక్కని పాపా—
నీవుండే మా యిల్లే —
కోవెలయై నిలుచునురా—
మా హృదయాలే ఉయ్యాల, నీ ఉయ్యాల
॥కలలో॥

నిన్నే కన్నా తల్లిదె భాగ్యం — నిన్ను పెంచే తల్లిదే పుణ్యం
మా యెదుటా నీవుంటే — మాకే స్వర్గాలూ—
నీతో వంశము పెరుగునురా, వెలుగునురా— ॥కలలో॥

పాట 5　　రచన : కొసరాజు

పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు, ఎల్.ఆర్. ఈశ్వరి

పద్మనాభం — గీతాంజలి :

విమల : హల్లో హల్లో దొరగారు — భలే హుషారుగా వున్నారు
ఇప్పుడెందుకీ గడ్డాలు, పిల్లిగడ్డాలు—
ఇప్పుడెందుకీ గడ్డాలు, లేవు లేవు మనకడ్డాలూ—

వజ్రం : హల్లో హల్లో మైలేడీ — వినవే వినవే నాజోడీ....
గడ్డం పీకు అడ్డం అయితే — రిమూవ్ చేయుటకు రడీ రడీ—
॥హల్లో॥



విమల : పొట్టివాడవనుకున్నాలే—
పుట్టెడు జిత్తులు వున్నవిలే—
ఆహా ....
గట్టివాడవోయి మొనగాడా —
నిను వొదిలిపెట్టడం ఏలాగోయ్
॥హల్లో॥

వజ్రం : కళ్ళతోటి నను కట్టేశావ్ —
తళుకు బెళుకుతో పట్టేశావ్
నిన్ను వదలి నే పోతానా—యీ వేషం అందుకే నెరజాణా॥హల్లో॥

విమల: నీకన్నా మొనగాడయ్యా — గజ కిలాడి మేజరు మామయ్యా—
నీ వేషం పసిగట్టాడా—వీపున, చాకిరేవు పెడతాడయ్యా....॥హల్లో॥

వజ్రం: అబ్బా నువ్ సైఁ యన్నావా — నాదెబ్బకు మేజరు ఢుండుక్కు—

విమల: అయ్యో....

వజ్రం: మన ప్రేమకు ఇది బలె టానిక్కు—తిరుగులేనిదీ మాజిక్కు॥హల్లో॥

పాట 6 రచన : కొసరాజు

పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు, ఎల్.ఆర్.ఈశ్వరి.
పద్మనాభం — గీతాంజలి :

రావణ : ఓరీ ద్రోహీ....

మండోదరి: ఏమిటీ ఆవేశం ?

రావణ : తమ్ముడని యీ విభీషణు—నమ్మితి, యీతండు లంకనాశనమువక్తై
అమ్మనుజాతము రామునకు—
ఇమ్మెయి మనగుట్టు సర్వము ఎరిగించెనంటా....
యీ వీటిలో పీడుంట తంటా — జ్ఞాతి యెప్పుడు చావుగోరుట
సహజమని శాస్త్రములు చెప్పుట — సత్యమై తోచినది ఇంక
పీడుంట తంటా — నాసోదరుడు ఎవడున్నా తంటా—
వేరుగ మనము వుందామె అంటా....

మండో : నాథా....

రావణ : ఏమి నీ బాధ ?



మండో : అబ్బబ్బబ్బా వద్దులే —
వేరుగ వుంటం వద్దులే
అందరమూ కలిసున్నామంటే,
ఎంతో ఎంతో హాయిలే—

రావణ : అయ్యయ్యయ్యో వద్దులే —
ఒకటిగ ఉంటే రద్దీలే
కూడావుంటే పోరులే,
వేరుగవుంటే జోరులే—

మండో : ఇల్లువిడిచి నువ్ పొయ్యావనుకో
ఎక్కడనైనా వున్నావనుకో — ఏకాకిగ ఎట్లుండేది,
నేనేకాకిగ ఎట్లుండేది, ఎవరిని నమ్మి వుండేది....

రావణ : తోడికోడళ్ళు వుంటేను — ఎప్పుడూ కొంపలు మంటేను
నిత్యము వాళ్ళు నీ ప్రాణానికి — ముప్పు తెచ్చేదరు నిజమేను

మండో : ఎరువుల సొమ్ములు బరువేను — ఇతరులు నీవాళ్ళెటులౌను
చావునకైనా బ్రతుకునకైనా — మనవాళ్ళవసరమయ్యేనూ

రావణ : నీవు చెప్పినది నిజమేలే — కలిసివున్నచో సుఖమేలే
ఈ తప్పునకు క్షమించెదను — సోదరుడని కరుణించెదనూ

ఇద్దరు : అబ్బబ్బబ్బా....ఒద్దులే — వేరుగవుంటం వద్దులే
అందరమూ కలిసున్నామంటే — ఎంతో ఎంతో హాయిలే....

పద్యం 1

రచన : పి. త్యాగరాజు
పాడినవారు : పి. బి. శ్రీనివాస్

శా॥ తల్లీ, నిన్నుదలంచి పేపరును చేతన్ బూనితిన్, నీవు నా
యుల్లంబందున నిల్చి ఆన్సరుల నెంతో సూటిగా, నేర్పు శో
భిల్లన్ వ్రాయగజేసి 'క్లాసు' నిడి సంప్రీతిన్ దయన్ చూడుమా
ఫుల్లాబ్జాక్షీ! గుణాలయా! భగవతీ! పుణ్యంబు నీదే సుమా॥

సాంకేతిక నిపుణులు

దర్శకత్వం, స్క్రీన్ ప్లే	—	శ్రీకాంత్
కథ	—	ఎం. ఆజమ్
మాటలు	—	భమిడిపాటి రాధాకృష్ణ
పాటలు	—	కొసరాజు, నారాయణరెడ్డి, దాశరథి.
సంగీతం	—	సుదర్శనం
ఛాయాగ్రహణం	—	ఇ. ఎన్. బాలకృష్ణ
శబ్దగ్రహణం	—	ఎ. ఆర్. స్వామినాథన్ (విజయా గార్డెన్స్), టి. ఆర్. సారంగన్ (శారదా)
కూర్పు	—	ఆర్. ఎం. వేణు.
కళ	—	తోట
దుస్తులు	—	సయ్యద్
నృత్యం	—	చోప్రా
అలంకరణ	—	వి. వెంకటేశ్వరరావు, పీతాంబరం, బి. వీర్రాజు, పి. వి. కృష్ణారావు, నారాయణ, ఎన్. చక్రపాణి.
పబ్లిసిటీ డిజైన్స్	—	సి. హెచ్. యి. ప్రసాద్.
పబ్లిసిటీ ఇన్‌ఛార్జ్	—	గోటేటి శ్రీరామారావు.
ప్రెస్ పబ్లిసిటీ	—	నవరంగ్ పబ్లిసిటీస్, విజయవాడ.
నిర్వహణ	—	సి. వి. రాధాబాబు

సహాయకులు

సహాదర్శకులు	—	ఎం.అప్పారావు, టి. వి. రామ్.
డైలాగ్స్ అసిస్టెంట్	—	పి. త్యాగరాజు
కళ	—	వి. బి. రాజు
ప్రొడక్షన్ మేనేజరు	—	ఎస్. శివకుమార్

కాంతి ప్రెస్, విజయవాడ-2.